నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# ఖమ్మం

సోమవారం 11 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 11, 2023
KHAMMAM
పేజీలు : 8
PAGES

- ఈ నెల చివరివారంలో నిర్వహణ
- ఏర్పాట్లలో నిమగ్నమైన జిల్లా విద్యాశాఖ
- ప్రయోగాలు, పరిశోధనలపై యాజమాన్యాలకు డీఈవో సూచనలు
- సరికొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్న విద్యార్థులు



# ఒకేసారి ఇన్‌స్పైర్.. సైన్స్‌ఫెయిర్

పుస్తకాల్లో నిక్షిప్తమైన సమాచారం.. ఉపాధ్యాయులు బోధించే పాఠాలతో మాత్రమే విద్యార్థుల్లో మనోవికాసం, మేధోవికాసం జరుగదు.. వారిలో సృజనాత్మకతను పెంచి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది, పరిశోధనలు, ప్రయోగాలకు అవకాశమిస్తే వారు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉన్నది. వారిని సరికొత్త ఆవిష్కరణల వైపు, పరిశోధనల వైపు మళ్లించేందుకు రాష్ట్రవిద్యాశాఖ ఏటా ఇన్‌స్పైర్, సైన్స్‌ఫెయిర్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. దీనిలో భాగంగా ఈ నెల చివరి వారంలో రెండు కార్యక్రమాలను ఒకేసారి నిర్వహించేందుకు జిల్లావిద్యాశాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే ఇన్‌స్పైర్‌కు 114 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. సైన్స్‌ఫెయిర్‌కు ప్రతి పాఠశాల నుంచి ఒక నమూనా అయినా ఉండాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలిచ్చారు. సాధారణంగా ఈ కార్యక్రమాలు నవంబర్ లేదా డిసెంబర్‌లో నిర్వహించాల్సి ఉన్నది. కానీ ఎన్నికల కారణంగా కార్యక్రమాలు కొద్దిగా ఆలస్యమయ్యాయి.

*- ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 10*

-మధ్య పేజీలో..





మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

## ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- మహిళలు ఆధార్ కార్డు చూపించి ప్రయాణం సాగించొచ్చు..
- 'మహాలక్ష్మి' ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు
- వైద్యుడిగా సేవలందించిన ఆసుపత్రికి ఎమ్మెల్యేగా రావడం ఆనందాన్నిచ్చింది..
- భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే 'ఆరోగ్యశ్రీ' బ్రోచర్ ఆవిష్కరణ

-మధ్య పేజీలో..

# సంపదను సృష్టించి ప్రజలకు పంచుతాం

మహాలక్ష్మి పథకాన్ని ఇప్పటికే ప్రారంభించాం
జర్నలిస్టులందరికీ త్వరలోనే ఇండ్ల స్థలాలు
విలేకరుల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క
10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యం: మంత్రి తుమ్మల
మ్యానిఫెస్టో హామీలన్నీ నెరవేరుస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మధ్య పేజీలో..

'ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములను వంద రోజుల్లో అమలు చేస్తాం.. సంపదను సృష్టించి సబ్బండ వర్గాలకు పంచి, వారు ఆత్మగౌరవంతో బతికేలా పథకాలు అమలు చేస్తాం.. తమ పార్టీ విజయాన్ని రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తున్నాం.. గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా ప్రతిఒక్కరికీ రూ.10 లక్షల వరకు వర్తింపజేస్తాం.. త్వరలో జిల్లాకు చెందిన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను అందజేస్తాం.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాం..' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయనతోపాటు రాష్ట్ర వ్యవసాయం, సహకారశాఖ మార్కెటింగ్, చేనేత, జౌళి పరిశ్రమలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం తొలిసారిగా జిల్లాకు విచ్చేశారు. వారికి జిల్లాసరిహద్దు ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం చేరుకుని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు.

*– ఖమ్మం, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి భట్టి. చిత్రంలో మంత్రులు పొంగులేటి, తుమ్మల

## చలికాలం.. నారుమడి జరపైలం

మధ్య పేజీలో..

- వరినారుపై సస్యరక్షణ చర్యలు తప్పనిసరి
- మొక్కకు పోషకాలు అందేలా చూడాలి
- రైతులకు వ్యవసాయ అధికారుల సూచనలు

